# INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY

# VISAKHAPATNAM REGIONAL CENTRE

## NATIONAL VOTERS' DAY-2019

## ఇగ్నోలో జాతీయ ఓటరు దినోత్సవం

- **జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఇగ్నో**
- ప్రధానాంశంగా "ఘనమైన భాగస్వామ్యంతో బలమైన ప్రజాస్వామ్యం"
- ఇగ్నో కార్యాలయంలో **ఓటరు ప్రతిజ్ఞ** చేసిన అధికారులు, ఉద్యోగులు

భారత ప్రభుత్వ కేంద్ర ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినం సందర్భంగా జనవరి 25 న ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు ఇగ్నో ఉద్యోగులు, అధికార్లు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ 'దేశంలోని పౌరులందరూ ఓటుకున్న విలువను గ్రహించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే ఆయుధంగా ఓటును గుర్తించాలని, తాము వేసే ఒక్కో ఓటు తమ జీవితాల్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలని' అన్నారు. 'ఓటు హక్కు కలిగిన ప్రతీ పౌరుడు ఓటు వేయడాన్ని కేవలం ఒక సరదా వ్యవహారంగా కాకుండా, దాన్ని ఒక సామాజిక భాధ్యతగా భావించాలని, ఎటువంటి కుల, మత, వర్గ, ప్రాంత, భాషా ప్రలోభాలకి లోనుకాకుండా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తును, ప్రజల జీవితాలని ప్రభావితంచేసే ఎన్నికలను శాంతియుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిపించడంలో అందరి సహకారాన్ని ప్రభుత్వాలకి అందించాలని' ఆయన కోరారు.

ఈ సందర్భంగా 25.01.2019 న ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థుల చేత "ఓటరు ప్రతిజ్ఞ"ను చేయించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు శ్రీ. ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




## Electors' Pledge

**“We, the citizens of India, having abiding faith in democracy, hereby pledge to uphold the democratic traditions of our country and the dignity of free, fair and peaceful elections, and to vote in every election fearlessly and without being influenced by considerations of religion, race, caste, community, language or any inducement.”**